

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 18-7-2025



## రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను

# పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అటవీ భూముల్లో నూతన ఆక్రమణలకు ఆస్కారం లేదు

అటవీ శాఖ అధికారులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-17:

రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ,  రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.  జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు  చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.

మిగతా 6లో...



# కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు

కరీంనగర్ :

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అధికారంలో లేకపోవడం, ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చినా అటు సంస్థాగత పదవులు గానీ, ఇటు నామినేటెడ్ పదవులు దక్కక నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, క్రియాశీల కార్యకర్తలు, గ్రామీణస్థాయి నాయకుల్లో ఇప్పుడు ఉత్సాహం మొదలైంది. పార్టీ అధిష్ఠానవర్గం సంస్థాగత పునర్నిర్మాణంపై దృష్టిసారించడమే కాకుండా ఉమ్మడి జిల్లాల స్థాయిలో ఇన్‌చార్జీలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించడంతో వారు తమకు అప్పగించిన బాధ్యతల్లో పనిచేయడం ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా సంస్థాగత ఇన్‌చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని జిల్లాల్లో పర్యటన ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక జిల్లా ఉపాధ్యక్షున్ని, ప్రతి బ్లాక్ నుంచి ఒక ప్రధాన కార్యదర్శిని, ప్రతి మండలం నుంచి ఒక కార్యదర్శిని తీసుకుంటామని ప్రకటించారు. క్షేత్రస్థాయి నేతలు ఆయా పదవుల కోసం అప్పుడే తమ ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూడా తీవ్రమైన పోటీ నెలకొన్నది.



## విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి

### –జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జూలై 17, (ప్రజాజ్యోతి) :
ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మిగతా 6లో...

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం పల్లె ప్రకృతి వనం ధ్వంసం అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**కొడిమ్యాల,జూలై 17,(ప్రజాజ్యోతి)::**
కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 192 లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం ట్రాక్టర్లతో చదును చేస్తున్నట్లు సమాచారం మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు సంబంధిత ప్రదేశానికి వెళ్లి రెండు బ్లేడ్ ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ కిరణ్ తెలిపారు.కాగా సదరు వ్యక్తి పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసి భూమి చదును చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామ కార్యదర్శి ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.అయితే ఇదే ప్రాంతాన్ని అనుకోని ఇప్పటికే గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు చాలా ఎకరాలకు పైగా చదును చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.పల్లె ప్రకృతి వనం ఆనవాలు ఏమి లేకుండా చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నంగి దేవేందర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**

**కోరుట్ల జులై 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
గల్ఫ్ ఎన్ఆర్ఐ అడ్వైజరీ బోర్డు సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి పై టిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అనుచరులు ఈరోజు దాడి చేసి కొట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఈరోజు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో మృతి చెందినవారి కుటుంబీకులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5 లక్షల రూపాయల ఎక్స్రేషియా చెల్లిస్తున్న విషయం తెలిసిందే ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా గల్ఫ్ ఎన్నారై పాలసీ కింద డబ్బులు ఇవ్వలేదని అసత్య ఆరోపణలు చేయగా ఎన్నారై పాలసీ కమిటీ సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి నియోజకవర్గంలో 18 మందికి ఈ పాలసీ కింద సహాయం పొందిన వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామమైన వేల్పూర్ లోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటికి బహిరంగ చర్చకోసం వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే అనుచరులు టిఆర్ఎస్ గుండాలు ఆయనపై దాడి చేసి గాయపరిచారు దేవేందర్ రెడ్డి పై దాడి 15 లక్షల గల్ఫ్ కుటుంబాల పై దాడి అని కృష్ణరావు అన్నారు. అధికారం కోల్పోవడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని దురుద్దేశంతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని ఈ అబద్ధపు ప్రచారాన్ని దేవేందర్ రెడ్డి తిప్పి కొట్టడంతో సైకో గా మారి దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు. ప్రభుత్వం ఈ దాడి పట్ల కఠినంగా వ్యవహరించి నిందితులను కఠినంగా శిక్షించాలని జువ్వడి కృష్ణారావు కోరారు.



## మున్సిపల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**-మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి**

**కోరుట్ల జులై 17 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఆర్జెడి షాహిద్ మసూద్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఉన్న మున్సిపల్ కమిషనర్ 7 మంది డ్రైవర్లను వారి లైసెన్స్, బ్యాచ్ తీసుకొని డ్రైవర్స్ గా అపాయింట్ చేయగా డ్రైవర్లు హైదరాబాద్ నుంచి చెత్త సేకరణ ఆటోలో కూడా తీసుకోవచ్చారు అప్పటినుండి చెత్త సేకరణ ఆటోలలో డైవర్స్ గా కొనసాగుతున్నారు. కానీ ఇప్పుడు వచ్చిన అధికారులు డ్రైవర్లను మేము చెప్పిన పని చేయాలి లేదంటే పని నుంచి తీసివేస్తామని డ్రైవర్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ. ముక్రం బైగ్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘ భవనానికి నిధులు మంజూరు కై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి

**మల్యాల ,జులై 17 ,ప్రజా జ్యోతి:**
మండలంలోని లంబాడి పల్లి గ్రామానికి చెందిన మార్కండేయ పద్మశాలి సేవ సంఘం సభ్యులు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సంఘ నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్థానికులంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చినట్టు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వేముల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పెంట రమేష్, కోశాధికారి వేముల మల్లేశం ,జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, పెంట శ్రీధర్, వేముల సతీష్ ,వేముల రాజు ,వేముల అనిల్, సాయి, ప్రసాద్, చంద్రశేఖర్, మల్లేశం ,కాంగ్రెస్ నాయకులు మిల్కూరి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనుచరులచే దాడి మాజీ మంత్రి

**మెట్ పల్లి ప్రతినిధి, జులై 17, ప్రజా జ్యోతి :**గల్ఫ్ కార్మికుల ఉద్యమ నాయకుడు ఎన్.ఆర్.ఐ అడ్వైజరి కమిటీ మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి పై బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, అతని అనుచరులు దాడి చేయడం అనేది చాలా దారుణమైన విషయం అని మాజీ నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న బాల్కొండ నియోజకవర్గంలో 18 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్రేసియా వచ్చింది అని చెప్పి వేల్పూరు గ్రామంలో చౌరస్తా దగ్గర మృతుల గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులను తీసుకొని వస్తాము మీరు రావలసిందిగా సవాల్ విసురుతున్నాను అని ప్రశాంత్ రెడ్డి కి చెప్పడంతో వారి అనుచరుల తోటి గుంపుగా ఇష్టం వచ్చిన రీతిలో దాడి చేయించడం అసభ్య పదజాలంతో దూషించడం అనేది చాలా దారుణమైన విషయం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇలాంటి దాడులు చేయడం మానుకోవాలని, దాడి చేసిన వారిని గుర్తించి వారందరిపై ఖచ్చితంగా చట్టపరంగా శిక్షించాలని ఉన్నతాధికారులను కోరడమైనది.



## మహిళకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**మల్యాల ,జులై 17 ,ప్రజా జ్యోతి:** రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు రక్తదానం చేసి ఓ యువకుడు ఆదుకున్నట్లు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఎండి సన అనే మహిళ రక్తహీనత తో బాధపడుతూ జగిత్యాలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స ఆ మహిళకు ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్ కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు సంప్రదించటంతో రామాంజనేయులు ముత్తంపేట గ్రామానికి చెందిన బాల శ్రీకాంత్ అనే యువకుడు కి ఫోన్ చేసి అడగడంతో శ్రీకాంత్ వెంటనే స్పందించి జగిత్యాల లోని హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నట్టు దూడం రామాంజనేయులు తెలిపారు.



## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థినుల ఆరోగ్యంపై కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలనలి



**జగిత్యాల,జులై 17, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినుల ఆరోగ్యంపై డాక్టర్లతో మాట్లాడిన అనంతరం,చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి అపాయం లేదని, ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ రావు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు- పోలీసుల ప్రత్యేక చర్య



**జగిత్యాల టౌన్, జూలై 17,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమం లో బాగంగా జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు నుండి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**- పోలీసుల అదుపులో ఏడుగురు**

**- 3670 రూపాయలు స్వాధీనం**

**కోరుట్ల జూలై 17 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3670/- రూపాయలు, 7 మొబైల్ ఫోన్స్, 7 బైక్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## పేదలకు అండగా సహాయ నిధి

**కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా**



**మెట్ పల్లి ప్రతినిధి, జూలై 17, ప్రజా జ్యోతి :**
పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు, ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా అందజేయడం జరుగుతుందని అని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా తెలిపినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కోరే రాజకుమార్,ముద్దం ప్రశాంత్ మజ్జు సమీర్, సర్కార్ షోయబ్ తోఫిక్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు





**జగిత్యాల టౌన్,జూలై 17, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం లో జిల్లా పురోహిత సంఘాల వారితో రెండు రోజులపాటు ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిశంకరాచార్య వేద ధర్మ పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ హైదరాబాద్,శార్వాణి శైవాగమ పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఇడమ కంటి జనార్ధన శివాచార్య తెనాలి పాల్గొని ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు విజయవంతం చేశారు. జిల్లా పురోహితులందరూ వారికి గురుపూజోత్సవం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అద్వైత చక్రపీఠం,లక్ష్మీ నరసింహ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఆచార్య విశ్వకర్మ కనపర్తి అనిల్ శాస్త్రి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షుడు సంకోజు వెంకటరమణ, టీవీ సత్యం, వంగల భాస్కరాచారి, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో ఆషాడమాస గోరింటాకు సంబరాలు





**జగిత్యాల,జూలై 17,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల మండలం జాబితాపూర్ లోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లోఆషాడ మాస గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు.మన తెలుగింటి ఆడపడుచులు తమ చేతులకు, కాళ్లకు గోరింటాకు ను రాసుకుంటారు. అనాది నుండి వస్తున్నసంప్రదాయం. దీని ద్వారా వర్ష కాలంలో వచ్చే చర్మ వ్యాధులు రాకుండా కాపాడడం జరుగుతుంది. శరీరానికి చల్ల ధనాన్ని చేకూరుస్తుంది.ఈ కార్యక్రమం స్కూల్ అమరేశ్వరి మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారం ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ సౌభాగ్యవంతురాలు అవుతుందని భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషా చలపతి, అమరేశ్వరి,అక్బరి,ఆత్మచరణ్, మండలోజు శ్రీధర్, రవి,భారతపు రాజసాగర్, రాజు, రమేష్, సుధాకర్, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## నమస్తే డే కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్




**మెట్ పల్లి ప్రతినిధి, జూలై 17, ప్రజా జ్యోతి :**
ఒక మార్పు అభివృద్ధికి మలుపు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ గురువారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా ( నమస్తే డే ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు, వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు గురించి అవగాహన కల్పించడంతోపాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపడం జరిగింది. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్, నరేష్, అశోక్ , పారిశుద్ధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**కరీంనగర్ బ్యూరో, జూలై 17, (ప్రజాజ్యోతి):** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి వర్యులు , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ పేరు తో అందించిన సైకిలను గురువారం రోజున 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిలను అందించడం గొప్ప విషయం అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,




ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు వోడ్నాల కోటేష్, గాండ్ల శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్ , కవ్వంపల్లి రవీందర్, గడప భాస్కర్, సురేందర్ రెడ్డి,మూల కిరణ్ కుమార్ , జనుకుటి సుధాకర్, గంగాధర్, కన్నం శేఖర్, వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూలై 21 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**..... జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 17:** జూలై 21 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకుల కు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం 4 రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగుతుందని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, టిఏ, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వయసు లోపు ఉండాలని , ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని , ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం అందుతుందని, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు.

ఆసక్తి అర్హత కల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 21 లోపు %స్త్రశీఎఎం.ఎన్త్రన.ప్రశీఐ.అఱ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 22 లోపు సమర్పించాలని , నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , జూలై-17:** పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅంతర్గాంమండలంలోవిస్తృతంగా పర్యటించారు.అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పొట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని , పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ1లో వన మహోత్సవం

**హాజరైన రామగుండం ఎమ్మెల్యే**



**గోదావరిఖని , జులై 17(ప్రజా జ్యోతి) :** సింగరేణి రామగుండం ఏరియా1 అధ్వర్యంలో వనమోత్స కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురువారం జిడికే ఓసి5 ఓబీ డంప్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఆర్జీ.1 ఏరియా జియం.డి.లలిత్ కుమార్ హాజరై పర్యావరణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీవన్ అధ్వర్యంలో వర్షాకాలంలోగా 4 లక్షల మొక్కలను నాటలనే లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు.జిడికే ఓసి5 ఓబీ డంప్ లో సుమారు 110 హెక్టార్లలో మొత్తం 1,60,000 మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మొక్కలు నాటడం వల్ల అధిక ఉష్ణోగ్రతలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. రామగుండం ప్రాంతం సింగరేణి, ఎన్ టిపిసి, ఆర్ఎఫ్సిఎల్,సిమెంట్ కార్మాగారం వంటి పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నుండి రక్షణగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని విజ్ఞప్తి చేశారు. రామగుండం అభివృద్ధి కోసం సింగరేణి అనుభందంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టామని,రానున్న రోజులలో ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా ప్రణాలికలు సిద్ధం చేసామని,పచ్చదనం పెంపొందించే వాతావరణం ఏర్పడే విధంగా చేస్తున్నట్లు చెప్పారు.సింగరేణి వ్యాప్తంగా ప్రతి అడుగు పచ్చదనంగా ఎక్కడ లేని విధంగా విరివిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్,సిఎంఒఏ ప్రతినిధి మేల్లెష్,ఎ.ఐ.టి.యుసి నాయకులు మాదన హేష్,ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్,డిజియం ఫారెస్ట్ బానోతు కర్ణ,డి.జిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్,డిజియం సివిల్ వర ప్రసాద్,ఏరియా ఇంజనీరు పి.రమేష్,పర్సనల్మేనేజర్రవీందర్రెడ్డి,పోనోగోటిశ్రీనివాస్,వేణు,హనుమ ంత రావు,శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుమహంకాళిస్వామీ, బొంతల రాజేష్, దీటి బాలరాజు,పొలసాని శ్రీనివాస్,పెద్దెల్లి తేజశ్వని,ప్రకాష్,కొలిపాక సుజాత,పాతిపెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సీనియర్ సిటీజేన్స్ వినతిపత్రం

**జగిత్యాల టౌన్ జూలై 17:(ప్రజా జ్యోతి):** సీనియర్ సిటీజేన్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,సీనియర్ సిటీజేన్స్,వికలాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్



ఆధ్వర్యంలో సంఘ జిల్లా ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.గురువారం ధర్మపురి లో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు.సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని పునరుద్ధరించాలని,సీనియర్ సిటీజేన్స్ హక్కులకు భంగం కల్గిస్తున్న జీ.ఓ.40 ని రద్దు చేయించాలని,కోటి రూపాయల నిధులు మంజూరు అయిన వృద్ధాశ్రమ నిర్మాణం ను వెంటనే పూర్తి చేయించాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలోసీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాశరావు,ఎం.డి.జాఫర్,మహిళానేతలుబొబ్బటికరుణ,విజయలక్ష్మి,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**కోనరావుపేట:జూలై17.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రకాలుగా ప్రతి గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేర్చే విధంగా ప్రాధాన్యత ఇస్తుందని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు మండలంలోని సుద్దాల గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ నిర్వహించారు నూతన మహిళా సంఘ భవనానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలను అందిస్తూ ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తూ మహిళలను లక్షధికారులను చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.ఇ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభిలాష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కచ్చకాయల బాలరాజు సుంకరి రెడ్డి దోబ్బల దేవయ్య బుర్ర జ్యోతి రమేష్ నిరటి అరుణ సంజీవ్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ శాఖ నాయకులు ఉప్పుల గంగయ్య వంగాల శ్రీనివాస్ బొడ్డు రమేష్ సుంకరి మహేష్ దాసు మానుక పర్వతాలు మల్లయ్య గంగయ్య కృష్ణ ప్రసాద్ కనకయ్య ఎరవెల్లి రాజయ్య మాసం జనార్ధన్ నిరటి రవి విజయ్ అమోస్ లింగయ్య దండు శ్రీనివాస్ అంజయ్య నారాయణ సత్తయ్య సుధాకర్ ప్రభాకర్ కరుణాకర్ లింగయ్య మహిళా సంఘ అధ్యక్షులు మహిళా సంఘ వివోలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిపై దాడి గర్హనీయం

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చొప్పదండి, జూలై 17 ( ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చెప్పారు.ఒక ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం దారుణమన్నారు.ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా..? ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం? అంటూ ప్రశ్నించారు.ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ లత

**కొడిమ్యాల,జూలై 17,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో గురువారం పలు అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పరిశీలించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,హెల్త్ సబ్ సెంటర్,అంగన్వాడీ సెంటర్, స్కూల్స్,వర్షాకాల సానిటేషన్ పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిపిఓ రఘువరన్,ఎంపీడీఓ స్వరూప,ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎంపిఓ వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-కరీంనగర్‌లో 769 సీసీటీవీ కెమెరాలతో నిఘా-జులై 17వరకు 13,869 మందిపై కేసులు నమోదు**

**-కేసుల్లో రూ.కోటికి పైగా జరిమానాలు విధింపు-కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**





**కరీంనగర్ క్రైం,జులై 17 ,ప్రజాజ్యోతి:** ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు.గురువారం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన 769 సీసీటీవీ కెమెరాలను పర్యవేక్షించారు,ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జూన్27 నుంచి జులై 17 వరకు కరీంనగర్‌లో 769 సీసీటీవీ కెమెరాలతో నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 13,869 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు,ఈ కేసుల్లో రూ.1కోటి 13 లక్షల 43 వేల 4వందల జరిమానాలు విధించబడ్డాయని పేర్కొన్నారు,వీటిల్లో ట్రిపుల్ రైడింగ్ 8,808 కేసులు నమోదు కాగా రూ.1కోటి ఐదు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల రూపాయల జరిమానా,సీట్ బెల్ట్ ధరించకుండా డ్రైవింగ్ సీసీ కెమెరాల్లో పట్టుబడిన 3,437 మందిపై రూ. 3 లక్షల 43 వేల 700వందలు లు,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ సీసీ కెమెరాల్లో పట్టుబడిన 251 మందిపై రూ.2 లక్షలు 51వేలు,రాంగ్ రూట్ డ్రైవింగ్ సీసీ కెమెరాల్లో పట్టుబడిన 418 మందిపై రూ. 83వేల ఆరు వందలు,హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ మొదటి రోజు జరిమానాలు విధించిన మొదటి రోజు 955 మంది పట్టుబడగా రూ.95.వేల అయిదు వందలు జరిమానా విధించినట్లు తెలిపారు.ప్రస్తుతానికి హెల్మెట్ లేకుండా బైక్ నడపడం,ఓవర్ స్పీడ్ డ్రైవింగ్‌పై జరిమానాలు విధించట్లేదని ఇతర శాఖల సమన్వయంతో త్వరలో అవి కూడా అమలు చేస్తామని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ చర్యల ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం,రోడ్డు ప్రమాదాలను నివారించడం నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించఅని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్‌స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్,రమేష్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు కృత్రిమ కాలు అందజేత

**జమ్మికుంట, జూలై17( ప్రజాజ్యోతి ):** ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయి రోజువారి కార్యకలాపాలకు ఇబ్బంది పడుతున్న మహిళలకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ కాలు అందజేసినట్లు కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన కాశిగంటి పద్మ అనే మహిళ ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయి రోజువారి కార్యకలాపాలకు ఇబ్బంది పడుతూ ఆలయఫౌండేషన్ సంప్రదించారని, వెంటనే ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు



భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆమెకు కృత్రిమ కాలును అందించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో గత పది సంవత్సరాలుగా విద్యా వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని, కంటి చూపు లేని వారికి ఉచితంగా సర్జరీలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, గంగారం మాజీ సర్పంచ్ కూరపాటి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మహాగర్జనకు తరలిరండి

**మందకృష్ణ మాదిగ కి దివ్యాంగుల వినతి పత్రం**



**జమ్మికుంట, జూలై17( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ లో ఆగస్టు 13న నిర్వహించే దివ్యాంగుల మహాగర్జన సన్నహ సమావేశం కరీంనగర్ కళాభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి మందకృష్ణ మాదిగ కి రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షుడు నేరుపటి రవి ఆధ్వర్యంలో 10 అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ప్రతి నెల ఒకటో తారీకున పెన్షన్ ఇవ్వాలని.హామీ ఇచ్చిన రెండు వేల పెన్షన్ పెంచి 6000 పెంచాలని,మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 15000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సికిల్ సెల్ ఎనీమియా ఉన్నవారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,డయాలసిస్ పేషంట్ వారికి 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయించాలని దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని,మంచానికి పరిమితమైన వారికి పర్మనెంట్ సదరం సర్టిఫికేట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాడర్ రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షులు నేరుపటి రవి ,మండల ప్రెసిడెంట్ శనిగరావు రమేష్, ట్రెజరర్ ముత్యాల రంగయ్య ఇల్లందకుంట మండల శాఖ ప్రెసిడెంట్ చేరాల వైకుంఠం , సంఘం సభ్యులు దాసరి రఘుపతి వరికుప్పల శోభ పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఘన సన్మానం

**సుల్తానాబాద్ జులై 17(ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్



అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది దూడం ఆంజనేయులు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. అంతర్జాతీయ న్యాయం, జవాబుదారితనం మానవ హక్కుల పరిరక్షణ లక్ష్యంతో ప్రతి ఏటా జూలై 17న అంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవం జరుపుతారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రపంచ దేశాల మధ్య నిరాయుధీకరణ సాధించడం, వివిధ దేశాల మధ్య తలెత్తిన సమస్యలను మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించడం, మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడం, వివిధ అంతర్జాతీయ సంస్థలను ఏర్పాటు చేసి దేశాల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే న్యాయవాదులు ధర్మాన్ని రక్షిస్తూ, అధర్మాన్ని శిక్షిస్తూ సమాజ న్యాయం కొరకు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా భార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మా న్యాయ సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ.. సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, న్యాయవాదులు మేకల తిరుపతిరెడ్డి, దూడం ఆంజనేయులు, పాఠశాల బాధ్యులు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అటవీ భూముల్లో నూతన ఆక్రమణలకు ఆస్కారం లేదు**

**అటవీ శాఖ అధికారులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-17:** రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో చిన్న చిన్న అభివృద్ధి పనులకు అవసరమైన మరమ్మత్తు పనులకు అనుమతులు సకాలంలో జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , జిల్లా అటివిశాఖ అధికారి శివయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తును ఎదుర్కోవడంలో “ఆపద మిత్ర” వాలంటీర్లు ముందుండాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, జూలై 17, (ప్రజాజ్యోతి) :** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్సిసి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్సీసీ వాలంటీర్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశు సంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయండి

**-పోస్ట్ కార్డు ద్వారా పిడిఎస్ యూ ముఖ్యమంత్రికి వినతి**




**గోదావరిఖని , జులై 17(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పి డి ఎస్ యు విజ్ఞప్తి చేసింది. గురువారం రామగుండం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడీఎస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరుగురాల కళ్యాణ్ విద్యార్థులతో కలిసి పోస్ట్ కార్డు ద్వారా లేఖలు రాశారు. అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించండి అని ఆరోపించారు. దాదాపు రాష్ట్రంలో 8వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయని, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు భయపడతామని హెచ్చరించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూలై -26 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి**

**3వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై- 17:** 2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూలై 26 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని , వీటిలో 3 సీట్లు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. మూడవ తరగతిలో ఎరుకుల బాలురకు ఒకటి, ఐదవ తరగతిలో గోండు నాయక్ బాలురకు ఒక సీట్ పెండింగ్ ఉందని వీటికోసం ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 26 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు పక్కాగా నమోదు చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-భవిత సెంటర్లలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి**

**-విద్యాశాఖ పనితీరు పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-17:** ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పని తీరు పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.భవిత కేంద్రాల అభివృద్ధి, టీచర్స్, విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో హాజరు నమోదు, సుల్తానాబాద్ మండలంలో పైలట్ గా చేపట్టిన మిడ్ డే మిల్స్ యాప్ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను మనం తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ (ఫేస్ రిక్గ్నిగిషన్ సిస్టం) ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 68 శాతం వరకే విద్యార్థుల హాజరు ఉండటం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెగ్యులర్ గా పాఠశాలలకు పిల్లలు వచ్చేలా ప్రోత్సహించాలని , గైర్హాజరైన విద్యార్థులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ లు వారి మండలంలో 5 పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఆన్ లైన్ లో వివరాలు సరిగ్గా నమోదు చేస్తున్నారా పరిశీలించి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మిడ్ డే మీల్స్ వివరాలను యాప్ లో అప్ డేట్ చేసి, ఆ యాప్ వివరాల ప్రకారం పేమెంట్ చేసేందుకు బిల్లులు సమర్పించడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో రాబోయే ఐదు సంవత్సరాలలో ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం లేకుండా మౌలిక వసతుల కల్పన చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులుగా జొన్నకోటి వెంకటేష్



**సుల్తానాబాద్ జూలై 17(ప్రజా జ్యోతి):** కరోబార్ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని జొన్నకోటి వెంకటేష్ అన్నారు సుల్తానాబాద్ మండలం నీరుకుల రంగనాయక స్వామి ఆలయం వద్ద పెద్దపల్లి జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల వివిధ సంఘాల నాయకులు అందరి సమక్షంలో జిల్లా జేఏసీ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా జేఏసీ కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకోనైనది.గౌరవ అధ్యక్షులుగా మామిడి కొమురయ్య,జిల్లా జేఏసీ చైర్మన్ గా జొన్నకోటి వెంకటేష్ప్రధాన కార్యదర్శి: కాసిపేట అశోక్, వైస్ చైర్మన్ :పసునూటి సంతోష్, దొడ్డిపేట కనకయ్య, అమరగోని పురుషోత్తం, కోశాధికారి బర్ల భూమయ్య, సలహాదారులు: ఆర్ సత్తన్న, కత్తి మల్ల రాజలింగయ్య,సహాయ కార్యదర్శిగా: సత్యం, సుధాకర్ రెడ్డి ,ఆసరి రమేష్, తుమ్మ మధుసూదన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా: మిట్ట శ్రీనివాస్ ,వేల్పుల రాజేష్, రాచకొండ భీమ్రాజ్, ప్రచార కార్యదర్శి: క్యాదాసి కుమార్, గుండ రమేష్ మెంబర్స్ గా: ఎర్రం రామ్ రెడ్డి, విట్టం సంపత్, రాజమౌళి, మంగ సంతోష్, ఇరుగ రాళ్ల శంకర్, కిరణ్ ,వంగ భాస్కర్, రాజ్కుమార్, ప్రదీప్, వికాస్, సాగర్ ,అనురాధ జేఏసీ కమిటీగా ఎన్నుకోనైనది.

# యువత చూపు బిజెపి వైపు పలువురు పార్టీలో చేరిక

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిరువేరి సంపత్ కుమార్**

**కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 17:** బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి యువత బిజెపి వైపు మొగ్గు చూపుతుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో బిజెపి ఎన్నికల సన్న హక సమావేశాన్ని గురువారం రోజున నిర్వహించారు బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గరిడే కిషన్ను శాలువాలతో ఆయన ఘనంగా సన్మానించారు పోవారి రవి రణదీప్ సంపంగి తిరుపతిలు బిజెపి పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిని బిజెపి కండువాలు కప్పి సాగరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్లంచ తిరుపతి శక్తి కేంద్రం ఇన్చార్జి నామని రవీందర్ఆరెల్లి రమేష్ దాసరి కృష్ణ కొత్తగట్టు నాగరాజు పూరేళ్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో ఉన్న వ్యక్తిని విధుల నుంచి తొలగించాలి

**వారధి సొసైటీ సెక్రటరీ కి వినతి పత్రం అందజేసిన బాధితుడు**



**జమ్మికుంట, జూలై17 ( ప్రజాజ్యోతి ):** హత్యాయత్నం కేసులో 14 రోజులు రిమాండ్ లో ఉన్న వ్యక్తిని విధుల నుంచి తొలగించాలని కరీంనగర్ వారధి సొసైటీ సెక్రటరీ కి గురువారం వినతి పత్రం బాధితుడు అందజేశారు. వివరాల్లోకి వెళితే... ఇల్లందకుంట మండల పరిధిలో మే నెలలో గడ్డివానిపల్లిలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న గడ్డి కొమరయ్య టేకుర్తి మోడల్ స్కూల్ లో నైట్ వాచ్మెన్ గా అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నాడని, గడ్డివానిపల్లికి చెందిన ఇలవేణి అనిల్ కుమార్ భార్య ని గొడ్డలితో నరికాడు ఇట్టి కేసు విషయంపై 14రోజులు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చాడని7 కేసు కోర్టు పరిధిలో ఉండగా మళ్లీ నైట్ వాచ్ మెన్ గా టేకుర్తి మోడల్ స్కూల్ చేయడంతో బాధితుడు అనిల్ కుమార్ గురువారం జిల్లా వారధి సొసైటీ సెక్రటరీ ఆంజనేయులు కీ. కొమురయ్యను నైట్ వాచ్మెన్ గా విధుల నుండి తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. దీంతో వారధి సెక్రటరీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దగ్గరినుండి రిపోర్టు తెప్పించుకొని వెదల నుండి తొలగిస్తానని హామీ ఇచ్చినట్లు అనిల్ తెలిపారు.

# గేదెను ఢీ కొట్టిన కారు.ఆవేదనలో పాడి రైతు జవ్వాజీ రాజు



**కోనరావుపేట:జూలై.17(ప్రజాజ్యోతి):**మండలం లోని మామిడిపల్లి గ్రామ శివారులోని రామాలయం వద్ద బుధవారం అర్ధరాత్రి గేదెను ఢీ కొట్టినట్టు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో లక్ష రూపాయల విలువగల గేదె మృతి చెందిందని పాడి,సన్న కారు రైతు జవ్వాజి రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. గేదెను ఢీ కొట్టిన కారు చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది.పాడి.రైతును ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి నాయకుల మధ్య వర్గ విభేదాలు లెవ్వు

**-పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తే గుర్తింపు**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిద్దాం**

**- నాయకులు గట్టు సాయిరాం**



**జమ్మికుంట, జూలై17 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గం లోని బిజెపి నాయకుల మధ్య ఎలాంటి వర్గ విభేదాలు లేవని గట్టు సాయిరాం తెలిపారు. జమ్మికుంట ఇల్లందకుంట మండలాలలో కొందరు నాయకులు రహస్య భేటి అయ్యారని, బిజెపిలో తమను చిన్నచూపు చూస్తున్నారని కార్యకలాపాల వివరాలు తెలపడం లేదని లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. బిజెపి పార్టీలో కష్టపడి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని గతంలో భారత ప్రధాని చాయ్ అమ్ముకునే స్థాయి నుండి నేడు ప్రధానమంత్రి స్థాయికి బిజెపి పార్టీని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఒకప్పుడు సామాన్య కార్యకర్త అని, కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు తీసుకువచ్చింది కూడా బిజెపి పార్టీ నేనని కష్టపడ్డ ప్రతి కార్యకర్తని నాయకుని భవిష్యత్తులో ఉన్నత పదవులు కట్టబెట్టి పార్టీ బలోపేతానికి ముందుకెళ్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త బిజెపి పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తే భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందుతారని కొత్త పాత తేడా లేకుండా ఒకే ఏజెండాతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని కోరారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బిజెపి పార్టీ నాయకులను గెలిపిస్తూ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.